

# అపరాధ పరిశోధన కథలు

## డిటెక్టివ్ సిద్ధార్థ పరిశోధన




శ్రీసుధామయి



# అర్ధరాత్రి హత్యలు

హోమ్ టౌన్ సిటీని అనుకుని వున్న అటవీప్రాంతం..

అర్ధరాత్రి పన్నెండు కావడానికి ఇంకా పదినిమిషాల వ్యవధి వుంది.

అక్కడక్కడా పులులు సంచరిస్తున్నాయి.ఆ అటవీప్రాంతంలోకి ప్రవేశించే ధైర్యం ఎవ్వరూ చేయరు. ఎందుకంటే క్రూరమృగాలు యథేచ్ఛగా సంచరించే ప్రాంతం.

చిన్నప్ప తన తుపాకీని భుజాన వేసుకున్నాడు.అద్దంలో తన ప్రతిబింబాన్ని చూసుకున్నాడు.కిచెన్ లోకి తొంగి చూసాడు.భార్య తనకోసం వేడివేడి చపాతీలు తయారుచేస్తుంది.ఎప్పుడూ వేడివేడిగా తనకు వండిపెట్టడమే ఇష్టం.తనంటే కమ్లికి తనకోసం తన ప్రాణాలు ఇచ్చేంత ఇష్టం.

" కమ్లి త్వరగా రా" అయినా ఉదయం చేసిన చపాతీలు వున్నాయిగా అన్నాడు చిన్నప్ప.



# డేంజరస్ ( డెత్ ) గేమ్

ఆశిష్ ఢిల్లీ గవర్నమెంట్ స్కూల్ లో ఏడో తరగతి చదువుతున్నాడు. చాలా రోజుల తర్వాత ఆ రోజే స్కూల్ కి వచ్చాడు ఆశిష్ . ఇన్నిరోజులు ఏమైపోయావురా అని స్నేహితులందరూ అడుగుతుంటే జబ్బు పడి తేరుకున్నాను. అందుకే స్కూల్ కి రాలేదని ముభావంగా సమాధానం చెప్పాడు. ఆశిష్ అలా కొత్తగా ముభావంగా ఉండటం చూసిన అతని స్నేహితులు ఆశ్చర్యపోయారు. అందరితో ఎంతో కలివిడిగా ఉండే ఆశిష్ అలా ఉండటం చూసిన అందరూ బహూశా అనారోగ్యకారణాల వలన అలా ఉన్నాడేమో అని సరిపెట్టుకున్నారు.

కానీ ఆశిష్ ప్రాణస్నేహితుడైన అమర్ ఆశిష్ లో ఏదో మార్పు వచ్చిందని గమనించాడు.

సాయంత్రం స్కూల్ నుండి ఇంటికి వెళ్లిన ఆశిష్ కు అమ్మ కనిపించలేదు. కొద్ది రోజుల క్రితం తన తండ్రితో విడాకులు తీసుకుని



# "బ్లాక్ మెయిలర్"

**ఆశిష్ గుప్తా ఒక పెద్ద బిజినెస్ మాగ్నెట్ . అతనికి ఎన్నో కంపెనీలు ఎన్నో బిజినెస్ లు ఉన్నాయి. లంకంత ఇంట్లో అతడు తన భార్య అదితి మాత్రమే ఉంటారు.**

ఆశిష్ గుప్తా తన బిజినెస్ వ్యవహారాలలో మునిగి తేలుతూ ఇంటికి ఎప్పటికో చేరుకునేవాడు. అదితి లంకంత ఇంట్లో ఒక్కతే ఉంటుండేది. అదితితో పాటు వారింట్లో తనకు చిన్నప్పుటినుండి తెలిసిన ఒకావిడ ఎంతో నమ్మకమైన పనిమనిషిగా ఉండేది. అందుకే ఆశిష్ గుప్తా తన బిజినెస్ వ్యవహారాలలో మునిగి తేలుతూ ఇంటి గురించి ఆలోచించడం మానేశాడు.

హఠాత్తుగా జబ్బుపడిన పనిమనిషి రావడం మానేయడంతో అదితి ఎంతో బాధ పడటం మొదలు పెట్టింది.

అదితి బాధను చూడలేని ఆశిష్ గుప్తా పనిమనిషి కావాలంటూ పేపర్లో ప్రకటన ఇప్పించాడు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Aparadha+Parisodhana+Katha lu**

* * *